# INTERNATIONAL INDIAN SCHOOL,DAMMAM

## TELUGU SUMMATIVE ASSESSMENT -- II , MARCH -- 2014

**Class -- VI**
**Time -- 3h** **Marks -- 90**

---

Write all the answers in answer sheet.

**A) ఈ క్రింది పదములకు బహువచనములను వ్రాయుము. ( Any six)** 3m

1) శిధిలము _ 2) దేశము _ 3) మతము _

4) బంధువు _ 5) అంగడి _ 6) మనిషి _

7) మసీదు _ 8) ఇల్లు _ 9) బురుజు _

**B) ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** 4m

1) లేరురా మన వంటి ______________ కెందు.

2) సుందుడు నందునికి ______________ త్రాగించెను.

3) తారామతి,భాగమతి భవన శిధిలముల ప్రక్కన గల బావి పేరు _____________ బావి.

4) పాడరా నీ వీర భావ _________________.

5) _____________ చెట్టు క్రిందకి వచ్చెను.

6) గోల్కొండలో భద్రాచల ___________ ను బంధించిన కరాగారము కలదు.

7) బంజారా దర్వాజా దాటిన తరువాత గోల్కొండ నవాబుల ________ కలవు.

8) పాడరా ___________ బాలగీతములు.

**C)ఈ క్రింది పదములకు వ్యతిరేకపదములు వ్రాయుము.( Any six)** 3m

1) అవసరము x 2) మేలు x 3) అపరాధి x

4) ఓడించుట x 5) తొలి x 6) ఎడమ x

7) కలదు x 8) మీద x 9) వెలుతురు x

**D) ఈక్రింది వానిని జతపరుచుము.** 3m

1) డబ్బు దొంగలించెను ( ) a) సత్యము పలికెడివాడు .

2) సుదర్శనుడు ( ) b) డబ్బుమీద ఆశచూపువాడు.

3) రాజ భవనము ( ) c) నందుని స్నేహితుడు

4) నందుడు ( ) d) బాలాహిస్సారు

5) మాదన్న ( ) e) సుందుడు

6) సుందుడు ( ) f) మంత్రి



www.StudentBounty.com
Homework Help & Pastpapers
StudentBounty.com

StudentBounty.com

**E) ఈ క్రింది పదములకు అర్థములను వ్రాయుము. ( Any six)** 3m

1) ఖండము = 2) ఉభయులు = 3) దుర్గము =

4) గడించిన = 5) తావలము = 6) పౌరులు =

7) పీఠము = 8) మైకము = 9) జనియించు =

**F) ఈక్రింది పదాలను సొంతవాక్యములలో ఉపయోగించుము.( Any three)** 3m

1) పీఠము _ 2) పౌరులు _

3) తావలము _ 4) కారాగారము _

5) అనంతము _

**G) ఈక్రింది వాక్యములను సరిచేసి వ్రాయుము.** 3m

1) మిక్కిలి బాధపడెను. సుదర్శనుడు తల్లిదండ్రులను చూచి

2) క్రింద ఈవృక్షము దాచిఉంచెదము.

3) నోకునందాక వెలుతురు సూర్యుని

4) శిధిలములై అంగళ్ళుఅన్ని పోయినవి.

5) పూజచేసెడివాడు. ఈమందిరములోనే మాదన్నమంత్రి

6) చల్లని భూమిలేదు మన భూమివంటి

**H)ఈ క్రింది ఇచ్చిన పదములను ఉపయోగించి క్రింది ఖాళీలను పూరింపుము.** 4m

కనక గర్భమున గుడి ధనాశ నందుడు

బాలాహిస్సారు పూవులన్ దుర్గము ధనము

1) గోల్కొండ దుర్గములోని రాజభవనమును ________________ అని అందురు.

2) నినుమోచె ఈతల్లి ________________.

3) సుందుడు చెప్పినట్లు _____________ నడుచుకొనువాడు.

4) ఏ మంచి ______________ ప్రేమించినావో.

5) గోల్కొండ ఒక గొప్ప _____________.

6) నందుడు ______________ పరుడు.

7) ఇరువురు పట్టణమునకు పోయి కష్టించి __________ కూడబెట్టిరి.

8) బాలాహిస్సారు ప్రక్కనే ఒక చిన్న ____________ కలదు.



www.StudentBounty.com
Homework Help & Pastpapers

StudentBounty.com

**I) ఈ క్రింది పదములలో సరియైన పదమును( circle) చేయండి.** 3m

1) పూర్వపుణము పూర్వాపూణ్యము పూర్వపుణ్యము

2) ఆయుదాగారము ఆయుధాగారము అయుదాగారము

3) స్వాతంత్రము స్వాతంత్ర్యము స్వాతంత్ర్యము

4) గరుడపక్షి గరడాపక్షి గరడుపక్షి

5) స్వధినము స్వాధీనము స్వాదినము

6) ఔరంగజేబు ఓరంగజేబు ఔరంగజెబు

**J) ఈ క్రింది ఖాళీలను సరియైన జవాబులతో పూరింపుము.** 4m

1) నందునికి గల ఇంకొక మిత్రుని పేరు ________.

ఎ) సుందుడు బి) సుదర్శనుడు

2) గొల్కొండ హైదరాబాదు నగరమునకు _______ కిలోమీటర్ల దూరమునవున్నది.

ఎ) ఇరవై బి) పదీ

3) గొల్కొండ కోట గోడపై _______ బురుజులుండెను.

ఎ) 87 బి) 78

4) సుదర్శనుడు _________ పలికెడువాడు.

ఎ) సత్యము బి) అసత్యము

5) పెకటాపురమను గ్రామములో ________ మిత్రులుండిరి.

ఎ) ఇద్దరు బి) ముగ్గురు

6) ఇరువురు డబ్బు కుండను ________ క్రింద పాతిపెట్టిరి.

ఎ) చెట్టు బి) పుట్ట

7) డబ్బు కుండను అపహరించినవాడు _______.

ఎ) సుందుడు బి) నందుడు

8) ప్రతి ఏడు ________ మాసములో అమ్మవారి జాతర జరుగును.

ఎ) కార్తీక బి) ఆషాడ

**K) ఈ క్రింది పదములు ఏభాషా భాగమునకు చెందినవో వ్రాయుము.** 2m

| | | | |
|---|---|---|---|
| బొంబాయి | వ్రాసెను | కావున | ఆమె |
| వారు | గాయత్రి | అంతట | మ్రింగెను |



www.StudentBounty.com
Homework Help & Pastpapers

**L) ఈ క్రింది ఇచ్చిన పద్యములకు తాత్పర్యములను వ్రాయుము.(Any one)** 2m

1) ఎంత చదువు చదివి ఎన్ని విన్ననుగాని
హీనుడవగుణంబు మానలేడు
బొగ్గు పాలగడుగ బోవునా మలినంబు
విశ్వధాభిరామ! వినురవేమ!

2) అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు జల్లగాను
కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వధాభిరామ! వినురవేమ!

**M) ఈ క్రింది వాక్యములలోని అవ్యయపదములను గుర్తించుము.** 2m

1) పిమ్మట వారు కలసి మెలసి ఉండిరి.

2) ఔరా ! లుబ్ధుడెంతటి మిత్రద్రోహి ?

3) 'ఆహా ' ఎంత అదృష్టము.

4) 'ఓహో ' ఎంత అందమైన పుష్పము.

**N) ఈ క్రింది వాక్యములలోని సర్వనామములను గుర్తించుము.** 3m

1) అది ఒక సుందరమైన తోట.

2) వారు పాట పాడుచున్నారు.

3) మీరు వ్రాసిన ఉత్తరము అందినది..

4) మీరు వినడానికి వచ్చారు.

5) నీవు నాకు పుస్తకము ఇచ్చావు.

6) నేను ఢిల్లీకి వెళ్ళాను.

**O) ఈ క్రింది వాక్యములలోని విశేషణములను గుర్తించుము.** 3m

1) శివాజీ తన ఎత్తైన , తెల్లని గుఱ్ఱము పైన విహరించుచుండెను.

2) కాశ్మీరు సుదరమైన ప్రదేశము.

3) అజంతా, ఎల్లోరా శిల్పాలు మనోహరముగా ఉంటాయి.

4) ఈజలాశయములో తెల్లని పద్మములు అందముగా నున్నవి.



StudentBounty.com
www.StudentBounty.com
Homework Help & Pastpapers

**P) ఈ క్రింది వాక్యములలోని నామవాచకములను గుర్తించుము.** 3m

1) మన  దేశ రాజధాని డిల్లీ.

2) మన జాతిపిత గాంధీమహాత్ముడు.

3) సుదర్శనుడు సత్యము చెప్పెడి వాడు.

4) సీతాకోకచిలుక అందమైన పురుగు.

5) విశాఖపట్టణము ఒక పెద్ద రేవు పట్టణము.

6) తాజమహల్ సుందరమైన కట్టడము.

**Q) ఈ క్రింది వాక్యములలోని క్రియ పదములను గుర్తించుము.** 3m

1) రాధ లలితతో సినిమాకి వెళ్ళింది.

2) రవి కృష్ణకు పుస్తకం ఇచ్చాడు.

3) రమణ బడికి వెళ్ళు చున్నాడు.

4) హరి వాడికి  చదువు చెప్పాడు.

5) సిద్ధుడు దేశాంతరము వెళ్ళెను.

6) గోపీ నీకు నమస్కరించాడు.

**R) ఈక్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.(Any five )** 10m

1) జన్మభూమి అను గేయమును వ్రాసినదెవరు ?

2) వారు ఏగ్రామవాసులు?

3) గోల్కొండ నెలిన చివరి రాజెవరు ?

4) గోల్కొండ దుర్గమెచట కలదు ?

5) గోల్కొండ కోటలో ఎన్ని ద్వారములున్నవి ?

6) డబ్బు తెచ్చి ఏమి చేసిరి?

7) ఇద్దరు మిత్రుల పేర్లను వ్రాయుము ?

**S) ఈక్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.(Any three )** 9m

1) నీ జన్మభూమి గౌరవమును ఎట్లునిలిపెదవు?

2) పేదరికము భరించలేక సుదర్శనుడు ఏమిచేసెను?

3) గోల్కొండ హిందువుల కట్టడమని ఎట్లు చెప్పగలవు ?

4) గ్రామాధిపతి సుందుని మోసాన్ని ఎలా బయటపెట్టెను?

5) గోల్కొండ కోటలో వాడుకలో నున్న ద్వారములేవి ?



P. T . O

StudentBounty.com

www.StudentBounty.com
Homework Help & Pastpapers

**T) ఈ క్రింది గద్యాంశమును చదివి దాని క్రింది ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములను వ్రాయుము.**

అడివిలో పులి దర్జా గా తిరుగుతూ వుంటే అన్ని జంతువులు ఈ పక్క, ఆ పక్కా భయంతో పారిపోతూ వుండేవి. అది చూసి ఓ నక్క చాలా కుళ్ళుకునేది. అన్ని జంతువులు పులికి భయపడతాయి, దీనికి కారణం ఏమిటి అని ఆలొచిస్తే కారణం పులి చారలే అయి వుంటాయని అనుకుంది. అనుకున్నదే తడవుగా ఓ కంసాలి వాడి దగ్గరికి వెళ్ళి నాకు పులిలా చారలు పెట్టమని అడిగింది. కంసాలి బాగా ఇనప కడ్డి కాల్చి వాత పెట్టాడు. ఒక వాత పెట్టే సరికే నొప్పి భరించలేక కేకలు పెట్టి, "చారలు కావాలికాని నొప్పి కాదు, ఇంకేదైన చేయి అంది నక్క. "ఐతే రంగులు వేయించుకో అన్నాడు కంసాలాడు. రంగులు వేసే వాడి దగ్గిరకు వెళ్ళి రంగులు వేయమని అడిగింది. అతను నక్క అడిగినట్టే రంగులద్దాడు. ఆ రంగులు చూసుకుని నక్క మురిసిపోయింది . వెంటనే అడివిలోకి వెళ్ళి, పులి లాగ గాండ్రించబొయి, ఒక ఊళ్ళ పెట్టింది. ఆ ఊళ్ళ విని పారిపోబోతున్న జంతువులు కూడా దాని చుట్టూరా తిరుగుతూ ఆశ్చర్యంగా చూసాయి. ఇంతలో వాన పడి నక్క తనపై అద్దించుకున్న చారలన్ని నీళ్ళల్లో కలిసి చెరిగి పోయాయి. ఇది చూసి చిన్న చిన్న జంతువులు కూడ నక్కను వెక్కిరించడం మొదలెట్టాయి.ఒకళ్ళని చూసి మన తీరు మార్చుకోకూడదని నక్కకు ఆ రోజు బాగా తెలిసొచ్చింది.

**ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** 10m

1) జంతువులు ఈ పక్క, ఆ పక్కా భయంతో ______________ వుండేవి.

2) నక్క చాలా _________________.

3) చారలు కావాలికాని ______________ కాదు.

4) జంతువులు ________________ భయపడతాయి.

5) కంసాలి బాగా _______________ వాత పెట్టాడు.

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను వ్రాయుము.**

1) ఎవరు దర్జా గా అడివిలో తిరుగుతున్నారు?

2) నక్క ఎవరి దగ్గరికి వెళ్ళి చారలు పెట్టమని అడిగింది?

3) నక్క ఎవరి దగ్గిరకు వెళ్ళి రంగులు పులవమని అడిగింది? ?

4) నక్క ఏమి చూసుకొని మురిసిపోయింది?

5) నక్క అద్దించుకున్న చారలన్ని ఎలా చెరిగి పొయాయి?

**U) ఈ క్రింది ఇచ్చిన అంశములకు వ్యాసం వ్రాయుము.(Any one )** 5m

1) గణతంత్ర దినోత్సవము.

2) బాలల దినోత్సవము.

**V) స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను తెలుపుతూ మీఅన్నగారికి లేఖ వ్రాయుము.** 5m



StudentBounty.com
www.StudentBounty.com
Homework Help & Pastpapers